ఆంధ్రభూమి వివిధ వార్తా సంచిక

ఆదివారం 20-8-1972

సత్యార్థి

యూనాని దేశము సంపదకు సంస్కృతికి శుభదాయమానమై విశ్వమహత్తులకు పుట్టినిల్లయి విలుగొందిన ఆ గత యుగమునకు సంబంధించినది ఈ కథ కావ్యము కథను ఏనాడు విన్నదింపని ఏథెన్స్ నగరమందు అంధకారాత్మ వ్యాపించినది పీడులన్ని నిర్మానుష్యము లైనవి నలుదెసల నిశ్శబ్దత ఆవరించినది జన సమ్మర్దముతో కిటకిట లాడు ఈ మహానగరము ఆ రాత్రమందు భీకర ఘాటవిపైన ఆవరింపబడిన నల్లని పొగిమలి కనుపట్టుమందెను

నగరమంతయు విశ్రామాంచలమందు నీద తీరుచున్నది కుబేర కుమారులందరు తమ తమ పానుపులందు నిద్రాదేవి ఒడిలో హాయిగా దిగజారినారు రంగస్థానములు శూన్యములైనవి విలాస భవన దివిటీలు ఆర్పివేయబడినవి ద్వార పాలకుల నేత్రములు నిద్రాదేవి నిరంతర ఆశ్రమములకు నిలువ జాలక జాలిపోయినవి. కాని ఒక నవయువకుని నేత్రములు మాత్రము నిద్రాయుకమైన శాంతి నుండి మరియు శాంతి పూర్వకమైన నిద్రనుండి వంచితములైనవి.

ఇతడు దేవకులీశుడు. సత్యదర్శనాభిలాషత ఆత్మగల విద్యార్థి అతడొక ధనవంతుని కుమారుడు విలాసములను సమకూర్చుకొను సమర్థుడు. ధనవంతుడు రూపకుడు యీ నాని మాత కలంకారము

కథానిక

ప్రేమ నుద్భవించిన శృంగార కవ్యలందరు తుది రూప సౌందర్యమునకు లోనగి మైమరచి పోయెదరు ఐనను ఇతడొక ఉన్నతమైన తత్త్వవేత్త. ఈతని సాధారణోక్తులు నైతిక గురువులకు దురవబోధకములుగా నుండెడివి. ఐనను ఇతనికి శాంతిలేదు ఇతడొక సత్యార్థి సత్యాన్వేషణ మారమందు జీవనమును నైతిక త్యాగము జేయ సంకల్పించిన సిద్ధ సంకల్పుడు. నశ్వరములైన భోగములు, యౌవనము. సౌందర్యము ఇత్యాది ఔపాధ్యాంత లితని దృష్టియందు నిరర్థకములు. ఏ విధినైనను జాపవిక సత్యమును కన్నులారంగ గాంచ నుద్దేశించిన దృఢవ్రతుడీ దేవకులీశుడు ఈ కార్యమందు – సర్వమును త్యాగము జేయ సంసిద్ధుడైనవాడు.

దేవకులీశుడు రేయింపవలు ఒకటిగా జేసి తపస్సుచుండెను

పడుచుకు ఆలోచించుచుండెను ఆలోచించుచు అర్థరాత్రియనము జేయుచుండెను కాని ఈ స్వాధ్యాయము, చింతనము, ఘనతనము ఏవియు నీతిని, జిజ్ఞాసా పిపాసను తృప్తిపరచలేదు. సత్యార్థిరోగము కొపధ సేవనము వల్ల తీవ్రమగునే కాని తగ్గదు

2

విద్యాలయాంగణమునందు విశాలమును ఎత్తైన నొక వేదిక గలదు. ఆ వేదికపైన జ్ఞాన వివేకములకు అధిష్ఠాతియైన మినర్వా దేవి తెలని చలువరాతి వస్త్రమును ధరించి ఎన్నియో సంవత్సరములనుండి నిలచి యున్నది. మంచుపలె చల్లనైన ఆ తెల్లని దేవి పాదముల ముందు నిశ్చలుడై దేవకులీశుడు గంటల తరబడి కూర్చుండి సత్యవదార్థమును గూర్చి చింతించుచుండెడివాడు ఈతని మనోదేవతనుగాంచి మస్తిష్కమందేదో విచార మత్పన్నమైనదని దేవకులీశుని మిత్రులు వ్యాకులపడుచుండిరి

ఆ రాత్రియందు గూడా దేవకులీశుడు దేవి పాదములపై వ్రాలి విలపించుచుండెను ఓ విద్యా విశేష మాతా! దయతో నాకాంక్షి తమును నెరవేర్పుము పవిత్రమలెన్నియో నీ ఆరాధనలో గడచినవి. నా అశుభములతో నీ పవిత్ర పాదములను కడగిన రాత్రులెన్నియో గడచినవి నా మొరలకంటి అభీష్టమును నెరవేర్పుము

తరువాత దేవకులీశుడు తెల్లవారుజామైన ఆ దేవి పదనమును తిలకించెను కాని ఆ దేవత పూర్వమువలె మౌనమునే వహించెను.

ఇంతలో ఆకసమున చంద్రుడుదయించెను. ఆ శీతల స్వర్ణిమ కాంతియందు ఆ మినర్వాదేవి మనోహర రూపముతో ప్రకాశించెను.

దేవకులీశుడు దేవి పాదములపై బడి కలవల యేడ్చెను అతని దృష్టియందది శిలావిగ్రహము కాదు. అది విశ్వరహస్యమును తనయందు నింపుకొన్నదివ్యరూపము ఆవేశముతో దేవకులీశుడు దేవితో మొరలు మొరలిడెను ఓ దేవీ! నీవు నా హృదయమందు జిజ్ఞాసాగ్నిని సృజించినావు దానిని సత్యజలముతో ఆర్పివేయి సమర్థురాలవు నీవే ఈ లోకపు నీతో ఆడో యెటి తెల్పుకొనవలసి యున్నది అజరము, అమరము అతులమునైన సత్య మెరుగ శాస్త్రజ్ఞుల చర్చలకు ఆధారభూతమైనదియును, పండితులకు మనన శీలమైనదియును ఏకాంత ధ్యానముచేలబించునదియు నగు ఆ సత్యమచట? ఏ పవిత్ర వనువుకై జనులు దూర దూర దేశ యాత్రలు సలుపుచు అన్వేషించుచున్నారో ఆ సత్య మెచట–అటి సర్వోత్తమ సత్యమినే దూర కాంక్షించినాను అటు కాదెని ఈ నింద వెన్నెల యందు యీ నిరర్థకమైన జీవితము నంతము కావించెదను నీ పాదముల సాక్షిగా చెప్పుచున్నాను సత్య విహీనమైన యీ జీవితము నా కనవసరము

ఇటు పలికి దేవకులీశుడు ఒకనుండి ఇద్దమిను లాగెను

ఆకస్మాత్తుగ ఆ తెలని పాలరాతి విగ్రహము సజీవ కాంతులతో మిల మిల మెరసెను. దేవి దేవకులీశుని హస్తమును అవి "దేవ కులీశ" అని పలికెను

దేవకులీశుడు కంపించెను. లేచి నిలిచెను అతని మనస్సు ఆశా నిరాశా, భయ సందేహములతో నిండి యుండెను. నిశ్చలుడై దేవి వైపే చూచుచుండెను ఇది సత్యమా?

అవును సత్యమే–దేవి పెదమలు కదలుచున్నవి–"దేవకులీశ! దేవకులీశ" దేవకులీశుడు దేవి వాక్కులను శ్రద్ధతో వినుచుండెను.

"దేవకులీశ! మృత్యుమారము కంటకావృతమైన అంధకారమయము నీవు నా లిక్కుడవు. నా కనులముందు మృత్యువు హలబడుట నే సహించను. నీ అభీష్ట మేమి? నీ కోరిక లన్నింటిని దీర్చుటకు నే సర్వ సన్నద్ధురాలనై యున్నాను"

దేవకులీశుని హృదయమందు విజయభేరి మ్రోగెను ఆ తన్మయత్వములో మాటలు వెలువడలేదు. దేవి పాదములపై వ్రాలి వినయ విధేయతలతో నిల్చెనెను:

"ఓ పవిత్ర మాతా! నేను సత్యపదార్థమును సహజ రూపముతో నగ్నముగా చూడ దలచినాను ఇంతకు మించిన కోరిక ఏమియులేదు

"నీవు నగ్న సత్యమును దర్శించ దలచినావా?" దేవి పెదమలను డి వాక్కులు వెలువడినవి. "నీవు–నేను–సత్యము. ఈ వేదిక సత్యము కనులు తెరచి చూడుము యీ ప్రకృతి యందలి ప్రత్యణువునందు సత్యము గోచరించు చున్నది"

దేవకులీశుడు "దేవీ! నీవు చెప్పిన వన్నియు నా సవిక సత్యములు కానేరవు"

దేవి– "వివేకవంతములైన కనులు ఈ మాయయను తెర మరుగున కాపించుచున్న సత్యమును చూడగలవు"

దేవ– "మాతా! నేను సత్యమును వివేకముతో కాదు, నా కనులతో సాక్షాత్తుగ దర్శించ దలచినాను. నేను విచారించి చూడలేను, చూచినతర్వాత విచారించగలను"

దేవి తన శీతల శిలా హస్తముతో దేవకులీశుని కుడుమును తట్టి ఇట్లు పలికెను – "నగ్న సత్యమును చూచిన వారెవరు నేటి వరకు లేరు. దేవత లెవలేని ఇటి వరకు నింతవరకే మానవునకు ప్రసాదించలేదు నీవు అన్నార్థివి. నీయందు నగ్న సత్యమును గాంచు దమత, క్షమత, యోగ్యత యిక్కడిదిః నీ నేత్రము లా నగ్నసత్య వదార్థమును దర్శించలేవు. నా వరానుగ్రహాలకి చినీవి విచారమును విడిచివచ్చుము వేరే వనువు నేదేవి కోరుకొనుము ప్రసాదించగలను

దేవకులీశుడు– "ఓ యౌవనాని మాతా! సత్య దర్శనము తప్ప వేరే కాంక్ష నా కెందును లేదు"

దేవి– "కాని దీనికి ప్రతిఫలము"

దేవ– "మీ కృప"

దేవి– "ఈ కోరికయందు ధనము, సౌందర్యము, కీర్తి యివియన్నియు నిన్ను విడచివేయును సూర్యచంద్ర ప్రకాశాలోక మనుండి నీవు వంచితుడవుకాగలవు ఒకవేళ ఈ మానవ మందు నీ జీవితము నైతిక బలిగావలసియుండునేమో–చెప్పుము ఇప్పటికైనా విచారించి చెప్పుము– ఇప్పుడైనా నీకు నగ్న సత్యమునే కోరుకొనుచున్నావా?"

దేవ– "అవును"

దేవి తన శిరమును వంచుకొనెను

దేవ– "ఈశ్వర మేశ్వరుని సృష్టియందు త్యాగము జేయవేరని వనువు కాలేదియును లేదు"

దేవి శిరసునెత్తి చిరునవ్వులో పలికెను. "నలే మంచిది. నీవు సత్యమును చూడగలవు సత్యము నీకు చూపించ బడుచు వాస్తవిక సత్యము నీకెదురుగ నుండును కాని ఒకసారి కాదు క్రమక్రమముగా నీవు దానిని పొందగలవు నేడు మరుగునయిన్న సత్యము యొక్క పెపొరి చిచి వీడు బడినది. మిగిలినది ఒక సంవత్సరము తరువాత."

3

దేవి తన చలువరాతి వస్త్రములను విడచి దేవకులీశు నెత్తుకొనెను చూచు చుండగనే దేవకులీశ నెత్తుకొనెను చూచు చుండగనే దేవి రెక్కలు విప్పుకొని ఆకసమున కెగిరెను క్రమక్రమముగా పట్టణములు, మహరములు, పర్వతములు, నక్షత్రమలు, మేఘము లన్నియు కిందులయ్యెను తరువాత అపూర్వమైన మేఘ పర్యంతము గుండెను దేవి దేవకులీశుని అచట నిలుబెట్టెను. దేవకులీశుడు అటనుండి క్రిందికి చూచెను పృథ్వి చిన్న రేణువువలె మినుకు మినుకు మని వెలుగుచున్నట్టు కనుపించెను కాని దేవకులీశుని దృష్టి అట్టి ఈ భూలోకముపై నిలువలేదు అతడు తనసమీపమున పొగవలె మసక మసకగా కనబడుచున్న వస్తువును చూచి ఆశ్చర్యముతో "దేవీ! ఇది యేమి?" యని యడిగెను

దేవి– "ఇదియే సత్యము. ఇదచ ఈ సత్యము శుద్ధముగా నుండ ప్రపంచమునకు తన దివ్యజ్యోతిని ప్రసరింపజేయుచున్నది మసక మసకగా కనుపించుచున్న ఈ జ్యోతి నాధారముగా గొని మానవులు తమ జీవన సమస్యలను పరిష్కరించుకొనుచున్నారు గురువు శిష్యులకు శిక్షణ నేర్పుచున్నాడు ఈ నక్షత్రమే సూర్యునియందలి తేజము ఇదియే మానవునికి అనాదికాలము నుండి ఆదర్శమగుచు నిలిచి యున్నది ఇది మసకమసకగా పొగపొగగానున్నదని నీవనవచ్చును. కాని దేవకులీశా! నీ నగర పరిసరములందు ప్రవహించు నది యిందని ఇసుక రేణువు లన్నియు ఒక్కొక్క సూర్యుడై వెలిగినను దీనికి సాటి రాలేవు నీవు ఈ మేఘ మధ్యమునుండి చూచుటవల్ల నీకి సత్య వదార్థమట్టు కీకటిగా కనపడుచున్నది ముందు నడువుము సత్యముపై ఆవరింపబడిన ఈ మేఘము యొక్క ఒక పొరను తీసివేయుము"

దేవకులీశుడొక తరను చించివేసెను మెట్టనే విశ్వమందొక వినూత్నమైన దివ్యతేజము వ్యాపించి సటాతనికి తొలెను. సత్యము ఇపుడు పూర్వము కన్న వికాశమానమై వెలిగినది. దేవి దేవకులీశుని మరల తూలికమునకు కొనితెచ్చి శిలావిగ్రహమై నిలిచి యున్నది

దేవకులీశుని దృష్టి మారినది అతనికి మట్టి బంగారము ఇవిరెండును సమానములే ధనాఢ్యులైన మానవుల సంరంభములను చూచి అతడు ఆశ్చర్యపడు చుండెను అతనురాత్రి బవళ్ళు సత్యశోధనముగా పించుచుండెను అతని పై రాగ్య ప్రవృత్తిని చూచి" నా ఆశ నీకు చెందదు అని అతని తండ్రి మందలించెను అదిరించెను యీ యౌవనమందే ధనమును పుత్రులను సంపాదింప వలయునని బోధించెను జీవనము పరాహము వంటిదని నీతినిబెప్పెను దేవకులీశుడు తండ్రిపై చకిత నేత్రములతో జూచి "నీ వేమి చెప్పుచున్నావో నా కర్థము కాలేదని" చెప్పెను.

ఏథెన్స్ నగరమందు పనిచ్ఛిగాంచిన ఒక ధనవంతుని కూతురు రూపవతి దేవకులీశుని విప్పారిన నేత్రములకు ఆకర్షింపబడి ప్రేమదే అతనికి అన్నపానాదులను సమకూర్చెడిది ఆమెయె లేనిచో ఖచలాళ దేవకులీశుని స్థితి పూరిగా దిగజారిపోయెడిది

సంవత్సరమునందలి 365 దినములు గడచెను రాత్రి సమయము ఏథెన్స్ నగరము అంధకారాంచలమం దణగిపోయినది. దేవకులీశుడు మరల దేవిపాదములందు నతశిరస్కుడై యుండెను దేవి అతనిని మేఘ పర్యంతమునకు కొనిపోయెను దేవకులీశుడు సత్యముపై ఆవరించిన రెండవ తెరను తొలగించెను యీ సారి సత్యము అపూర్వ తేజపు తొవెలిగెను దేవకులీశుడు దానిని గాంచి యౌవన వృద్ధాప్య మందలి వ్యామోహమునుండి విడివడగా ఏ జ్ఞానము లభ్యమగునో అట్టి జ్ఞానవతువునుపొందెను మరల అతడు ఈ కృత్రిమ భూలోకమునకు తీసికొని రాబడెను దేవి మరల వేదికపై చలువరాతి విగ్రహమై ఎప్పటి మల్లె నిశ్చలముగా నిలబెడు

4

ఒక దిన మాతని మిత్రు డిటనెను "దేవ కులీశ! ఏథెన్స్ నగర నుండరి ఎన్నిక నేడు జరుగుచున్నది ఆ సౌందర్యలలనలను చూడవచ్చు మ న స్సు కు హాయి కలుగును సీ ఎ్ర రమ్మ"

దేవకులీశుడు అతని వెచిరునవ్వుతో తిలకించి "అవట సత్యమ." లేదనెను

రెండవ రోజు ఒక గురువు ఇట్లనెను "దేవ కులీశ్ యూరిఫ్ ఖండమందలి ప్రసిద్ధ వేత్త లందిరు నేడు ఏథెన్స్ నగర మందు సమావేశమై ప్రసంగించగలరు వారి ప్రసంగములను విని ధర్మాల మయ్యేదము నీవు రమ్మ

దేవకులీశు డొక నిట్టూర్పును విడిచి

(మిగతా 5వ పేజీలో

70 వేల మందికి ఉపాధి

ఇజ్రాయిల్ దేశంలో ద్రాక్ష పంట బాగా వచ్చింది దీనినిబట్టి ఉష్ణమండల ప్రాంతాలలోకూడా ద్రాక్ష పండించవచ్చునని రుజువు అయింది. సాధారణంగా సమశీతోష్ణ ప్రాంతాలలోనే ద్రాక్షపండుతుంది. ఈ ప్రాంతంలో చలికాలంలో చలి మరీ విపరీతంగా ఉండకపోవటంచేత ద్రాక్ష త్వరగా పంటకు వస్తున్నదని ఈ పంట పండించేవారు ఇప్పు డు తెలుసుకున్నారు

ఆంధ్రప్రదేశ్ సుమారు 20 ఏళ్లుగా ద్రాక్ష పండ విషయంలో దేశంలో అగ్రశ్రేణిలో ఉంటున్నది ఇక్కడి శీతోష్ణపరిస్థితుల అనుకూలం ఇందుకు బాగా తోడ్పడింది ఆంధ్రప్రదేశ్‌లో ద్రాక్ష ఉత్పత్తిదారులు కష్టించి పనిచేయటంకూడా ఇందుకు కారణం అని చెప్పాలి. 1950 వరకు ద్రాక్ష పంట నమ్మకం లేనిదనీ అంతగా లాభసాటి వ్యాపకం కాదనీ రైతులు అనుకొంటుండేవారు అందుచేత అప్పటివరకూ పెద్దఎత్తున ఈ పంట పండించాలన్న ప్రయత్నాలు జరుగలేదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ద్రాక్షపంట విషయాల సలహాదారు శ్రీ ఎల్ వెంకటరత్నం ఈ పంటవృద్ధికి కొత్తమార్గం చూపారు అయన ఈ పంటగురించి కొన్ని కొత్త ఆలోచనలు ప్రవేశపెట్టారు 1952లో ఒకరైతు మొదటిసారిగా అనాబ్ షాహీ రకం ద్రాక్షపండించి, ఎకరాకు 12టన్నుల పంట తీసాడు దానిమీద 50 వేల రూపాయల ఆదాయం ఆర్జితుడి వచ్చింది ఆ రోజుల్లో అంత ఆదాయం అపూర్వ విషయం

ఇదిచూసిన మీదట రాక్‌ఫెలర్ ఫౌండేషన్ శ్రీ వెంకటరత్నం కృషివియంలో అన కికనబరిచింది ద్రాక్షి విరివిగా పండించే కొన్ని దేశాలలో పౌండేషన్ అయన పర్యటనను ఏర్పాటు చేసింది అమెరికా కూడా వెళ్ళవచ్చారు కాలిఫోర్నియా రాష్ట్రములో ద్రాక్ష పండించడంలో అనుసరిస్తున్న కొత్తపద్ధతులను అయన పరిశీలించారు

"శమశీతోష్ణ ప్రాంతంలో ద్రాక్షతోటలను చూచినమీదట, ద్రాక్షపంట విషయములో ఆ ప్రాంతాలకంటే ఉష్ణమండల ప్రాంతాలతో అదనపు సౌకర్యాలు ఉన్నాయని తేలింది కాకపోతే వీరు పద్ధతులలో కొన్ని మార్పులు చేసుకోవలసి ఉంటుంది అంతే"అని శ్రీ వెంకటరత్నం చెప్పారు అయన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరుగా ఉన్నారు

ఇండియాలో ద్రాక్ష ఉత్పత్తిదారులు తోటకు ఎరువువేసే పద్ధతిలోనూ మురుగు ప్రవాహ ఏర్పాట్లలోనూ, పందిరితో పద్ధతులలోనూ కొన్నిమార్పులు చేసుకొంటే ఇంకింతగా పంట పండించగలరని శ్రీ వెంకటరత్నం నమ్మకం

ఇండియాలో పరిస్థితులను బట్టి రెండు అంచెలలో కొత్తతోటసే పద్ధతి ఇక్కడమంచిదంటారు శ్రీ వెంకటరత్నం మొదటి విరువు కొమ్మ పెరగటానికీ, రెండవది పండు ఊరటానికి తోడ్పడుతుంది "చలికాలంలో చలి విపరీతంగా ఉండేదేశాలలో ఇది కుదరదు" అని ఆయన చెప్పారు

ద్రాక్షతోటలు వెనకటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులిచ్చి తోడుతున్నాయి అందుచేత ద్రాక్షపండ వనుల కల్పనకు ఉద్దేశించిన పరిశ్రమగా రూపొందింది

"ఒక్క హైదరాబాదులోనే ద్రాక్షపంట వల్ల 70 వేల మందికి పని పాటులు లభిస్తున్నాయి."అని అయన తలిపారు

దేశం మొత్తంమీద, ఈనాడు, 75000 ఎకరాలలో ద్రాక్షతోటలు పెంచుతున్నారు పన్నీర్ ద్రాక్ష (మస్కెట్ హెంబర్గు) విత్తనాలుండని హుసారకం, ద్రాక్ష(బాసన్‌బా) కాలిఫోర్నియా పార్లెట్ అనాబెషాహీ రకాలు ఇప్పుడు మంచి గిరాకి ఉన్నాయి

దక్కనుపీఠభూమి శీతోష్ణస్థితికి అనాబెషాహీ శ్రేష్ఠమైనదని శ్రీ వెంకటరత్నం చెప్పారు 1972లో ఇక్కడి రైతులు ఎకరానికి 47.8 టన్నులకిక్కిన పండించారు ఇంత ఎక్కువపంట ఇదివరకెన్నడూ ఎరుగరని ఆయన చెప్పారు

హైదరాబాద్ సమీపాన పటేల్‌గూడ గ్రామంలో ఒక రాతతోటల యజమాని "నేనానికి ఎకరానికి 20 వేల కిలోగ్రాములే వస్తుంటే అంటే అవమానకరమైన విషయం" అని అంటారు ఈయనకు 18 ఎకరాల తోట భూమి ఉన్నది సగటున ఎకరాకు 2800 కిలోగ్రాములపంట తీస్తున్నారు ఈయన తీసిన గరిష్ఠపంట ఎకరాకు 58000 కిలోగ్రాములు

ఇటామున్మురంగా పంట పండటంతో ద్రాక్షపండ అమ్మకం సమస్య ఏర్పడింది

ద్రాక్షపండు ఒక నిర్ణీత స్వల్పకాలంలో కోతకొసి అమ్మివేయాలి త్వరగా చెడిపోయే పండుగనుక తక్షణమే ఇతర ప్రాంతాలకు ఎగుమతి జరిగిపోవాలి హైదరాబాదులో సేల్ మేడింగ్ కార్పొరేషన్‌వారు ఈ సమస్యకు ప్రాధాన్యమిచ్చి కృషిచేస్తున్నారు

విదేశాలకుకూడా ద్రాక్ష ఎగుమతుల విషయాన్ని గురించి ఎస్ టి సి వారు యోచిస్తున్నారని ముఖ్యంగా బ్రిటన్, పశ్చిమ జర్మనీకి చేయవచ్చునని శ్రీ వెంకటరత్నం చెప్పారు "ఇండియాకు ద్రాక్షపళ్ళ విదేశీ విద్యార్జనచేసి పెట్టగల అవకాశంఉన్నది" అని ఆయన అంటున్నారు

రాబంధువులు

తెల్లం ఉదయం పదిగంటలు అవుతుంది నారాయణగూడాలో బస్సు దిగి కాలేజీవైపు కదులుతున్నాడు గిరిబాబు ఇంతలో తనను ఎవరో పిలుస్తున్నట్టుగా 'దప్పుడు' విన్పించాయి వెనక్కి తిరిగి చూచాడు ఎవరో ముసలాయన ఒకచేత్తో బొగ్గ బట్టుకొని మరోచేయితో అగమని 'సంజ్ఞ'చేస్తూ పరుగెత్తుకొస్తున్నాడు గిరిబాబు ఆగకమే కాకుండా ముసలతన్ని 'ఎందుకు కష్టపెట్టాలనే' ఉద్దేశ్యంతో అతనికి ఎదురు నడిచాడు ఇంతలో ముసలతను గిరిబాబును సమీపించి పరిశీలించి, "నువ్వు రంగనాథంగారి రెండో అబ్బాయివి కదూ?" అని అడిగాడు ఆ దుర్దాగా, "అవునండి" అన్నాడు గిరిబాబు నమ్రంగా ఆమాట వినగానే ఆపశంగా ఆనందంతో ఉగ్రరగా నవ్వాడు ముసలాయన "ఓరి! తరవా! నువ్వు గిరిప్పటా? ఎంతవాడివయ్యావ్! ఎంతవాడి వయ్యావ్! చిన ప్పుడు ఇంత ఉండేవాడివి" అంటూ చెయ్యిని భూమికి ఓగజం ఎత్తులో ఉంచి చూపాడు గిరిబాబుకు ఆతనిమాట అర్థం కాలేదు "చిన్నప్పుడు ఎవరైనా అంతే ఉంటారు కదండీ" అన్నాడు పెద్ద విశేషమేం కాదన్నట్టు అమాటకు ముసలాయన విరగబడి నవ్వాడు "హారి తరవా! హారి తరవా! నువ్వుకూడా జోకు లెయ్యడం నేర్చుకున్నావ్? పై కొసావ్‌రా ఒరేయ్! నువ్వు పుట్టగానే ఏడుపు నిమిషాలదాకా ఏడ్వ లేదురా! నేను అప్పుడె మీ నాన్నతో అన్నాను నువ్వు గొప్పవాడి వె పోతావని! హా హా హా నా జోస్యం ఫలించిందిరా! అన్నట్లుగానే నువ్వు గొప్పవాడి వె పోతున్నావ్" అంటూ ముసలాడు మళ్ళీ విరగబడి నవ్వుతున్నాడు గిరిబాబును దారిలో నిలబెట్టి తన బైం పాడుబేల్లున్న ముసలాడిపై ఇష్టం వచ్చింది "ఇంతకీ మీరెవరు? మీకేం కావాలి?" అని అడిగాడు చిరాగ్గా ఆ మాటకు ముసలాయన కాస్త బాధపడ్డాడు "ఓరి వెధవా! నన్ను గుర్తుపట్టలేదటా? నేను నీ పరమేశం బాబాయినిరా! నాబొందు! ఇప్పుడు నికివరుసలు చుట్టరికాలు ఏం తెలుస్తాయిలే! ఇంటికి పోయాక మీనాయనే చెప్పాడు ఇంతకీ మన ఇలెక్కడరా?–" చనువుగా గిరిబాబు భుజంమీద చెయ్యి వేసాడు ముసలాడు పాత మంకీ పేటలో నీళ్ళటాంకు దగ్గర" గిరిబాబు నిర్లక్ష్యంగా జవాబిచ్చాడు "ఒరేయ్! ఈ నగరంలో అట్టా రెండుమాటలే చెపే ఇబు ఎట్టా దొరుకుతుందిరా? నిన్ను చూసుంటే... నువ్వు కాలేజికి వెళుతున్నట్లుగా ఉంది నీకు పుణ్యం ఉంటుంది గాని నన్ను ఇలు చెప్పి మరి పట్టు మీనాయనగారిని చూడక చాలా రోజులయిందనుకో" కండ్లనీళ్ళోతుకున్నాడు ముసలాడు

"నేకాలేజికివెళ్ళాలి ఆలస్యమవుతుంది" గిరిబాబు తొణక్కుండా అన్నాడు

"అరిబరవా! ఈఒక్కనాడు వెళ్ళకపోతె కొంపేం మునగదు లేరోయ్! వద వద... వద. ఇంటికి వెళ్ళా నీకు ఆలస్యం కాకుండా 'ఆటో'ను పిలుస్తాగా, ఇంకేం అదిగో ఆటో వస్తోంది...ఏయ్ ఆటో!ఏయ్ ఆటో!

"ఏయ్ ఆటో"

కోతిలో బస్సుదిగి మరో బస్‌స్టాప్ వైపు వెళున్న చంద్రకళకు తన వెనక ఎవరో ఇద్దరు వ్యక్తులు "అవును""కాదు"అంటూ తర్కించుకోవడం వినపడింది ఓక్షణ వెనుదిరిగి చూచింది అందుకోసమే ఎదురుచూసున్నట్లుగా, వెనకనున్న ఓ కళ్ళాద్దాలాయన "నువ్వు రంగనాథంగారి రెండో అమ్మాయివా అమ్మా" అని ప్రేమగా అడిగాడు. చంద్రకళ 'అవునన్నట్టుగా' తల వంకించింది వెంటనే కళ్ళద్దాలాయన పక్కనున్న ఖాదీ కండువా పెద్దమనిషి అనందంగా, "నే చెప్పలేదురా ఆ అమ్మాయేనని!ఒరేయ్, కళ్ళతోడు పెట్టాక నీకు చత్వారం మరీ ముదిరిందనుకో!" అంటూ జోక్ వేసాడు. చంద్రకళకు కళ్ళతో మాటాడాలా వద్దా? అన్న సంశయం కలిగి ఓక్షణం ఆలోచించి తిరిగి తన దారిన తాను నడువసాగింది. ఇంతలో కళ్ళద్దాలాయన "అమ్మాయ్ వెళావేంటి? ఆగు" అని కేకేసాడు ఆదుర్దాగా "నన్ను గుర్తుపట్టలేదమ్మా! నేను నీ శతగోపం మామయ్యను చిన్నప్పుడు నిన్ను చెక్కఇండిలో కూర్చోబెట్టి ఆడించేవాణ్ణి గుర్తుకు తెచ్చుకో" అన్నాడు ఆమె కండలోని నూడిగాచూస్తూ చంద్రకళకు గుర్తుకు రాకున్నా "ఓహో, నువ్వా మామయ్యా!" అంది ఆనందంగా. "అత్తయ్యా అందరూ బాగున్నారా" అంటూ కుశల ప్రశ్నలుకూడా వేసింది. వెంటనే ఖాదీ కండువా పెద్దమనిషి "నన్ను గుర్తు పట్టారా తల్లీ" అని అడిగాడు కుతూహలంగా "మీరు...మీరు..." తడబడింది చంద్రకళ ఖాదీ కండువా విరగబడి నవ్వింది "నే నమ్మా" సీ చిన్నప్పుడు మీ వాళ్ళింటా యాడికిగట్టుకు వచ్చినప్పుడు నువ్వు కోనేరు దగ్గర కోతిని చూచి భయపడితే నేనే అదిరించానమ్మా" అప్పుజ్ఞుంచి మీ నాన్న గారితో నాకు మహా పరిచయం....."

"అట్లాగా" అంది చంద్రకళ సిగ్గు పడుతూ

"అమ్మా నాన్న అంతా బాగున్నారా?" అంటూ కుశల ప్రశ్నలు వేసాడు ఖాదీ కండువా ఆ తర్వాత "మీఇల్లెక్కడ"అని అడిగారు ఇద్దరూ ఏక కంఠంతో చెప్పింది చంద్రకళ. "నిన్న బోర్డులో పిటింగ్ ఉంటే వచ్చాం ఇక్కడికి! మీరు ఇక్కడే ఉన్నట్టు తెలిసింది కానీ అడ్రసు సరిగా తలసి రావలేదు మీ అతయ్యేమో వచ్చే టప్పుడు మిమ్మలను తప్పక చూచి రమ్మని మరీ మరీ చెప్పింది. అంతంత ఈ పట్టణంలో మీ అడ్రసు ఎలా దొరుకుతుందా? అనుకుంటుండగానే నువ్వు కన్పించావ్. నూ రెకుంటాయ్ నీకు" అని ఆశీర్వదించారు శతగోపం మామయ్య.

(మిగతా 5వ పేజీలో)

సైద్ధాంతిక పునరుజ్జీవన కృషి అవసరం

పి. ఎస్. స్వామి

భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించి 24 ఏండ్లు పూర్తి చేసుకుంటుంది స్వాతంత్ర్య పోరాటంలో అనువుల్పించిన అమరజీవులకు జోహారు సమర్పిస్తున్నామి నెహ్రూ, సుభాస్, సావర్కర్ తిలక్ గాంధీ, భగత్‌సింగ్, సరోజినీ నాయుడు, ప్రకాశం మున్నగు దేశభక్తుల సంస్మృతులతో నూత్నోత్సాహాన్ని చేకూర్చుకుంటూ వున్నాము స్వాతంత్ర్య పోరాటకాలంలో దేశ ప్రజలను ఎంతగానో ఉత్సాహపరచి ఉత్తేజింపజేసిన సర్వోదయవాదం, సామ్యవాదం, నవ్యమానవతావాదం మున్నగు స్వాతంత్ర్య సాంఘిక వీచికలనుసమీక్షించుకొనడం ఈ సందర్భంలో జాంఛనీయమౌతుంది

మానవుని మనుగడకు తిండిగుడ్డలు, జీవిత భద్రత, భావ ప్రకటన స్వేచ్ఛ అనే మూడు హామీలు అత్యావసరం తిండిలేని తీరుకు బలిమడిగిపోతుంది భద్రతలేకుంటే గుండె బద్దలౌతుంది మనుగడలో నిజాలను వక్రీకరించే అవకాశం లేకుండా వ్రాత్తుంది ఇందులో విరిలేకున్నా జీవితం కొనసాగడం దుసరం అందువల మానవునికి ఆర్థిక, రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాలంతగా అవసరమో వేరుగా నిరూపించే పనిలేదు..

వేదకాలంనుంచికూడామానవస్వాతంత్ర్యం అవిగాహన ఉంటూనేవుంది ఉపనిషత్తులు ధమ్మపదం, బుబిల్, కురాన్ మున్నగు ప్రాచీనగ్రంథాలు స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వ భావనలను గూర్చి కాలానుగుణంగా ప్రబోధించినట్టుగా చూసాము ఇటీవల రూసో అబ్రహాంలింకన్, మార్క్స్, గాంధీ, యంయన్ రాయ్ లాంటి సంస్కర్తలు మానవ స్వాతంత్ర్య విసరణకు మరింతగా కృషి చేశారని సువిదితాంశమే.. ఐనప్పటికీ, మానవ స్వాతంత్ర్య అనుభవంలో నేడుకూడ హెచ్చుతగ్గులు, తరతమ భేదాలు, స్వర్గాలు, పాటిలు మున్నగు అసమానతలు సాగిపోతూనేవున్నాయి ధనికులు పేదల మధ్యన వైషమ్యాలు, వాంఛలు ప్రజలమధ్య అసమన్వయాలు, జాతి కుల మత కలహాలు, వివాదాలు ఉంటూనే ఉన్నవి

నేటి ప్రపంచంలో పిల్చ్మిలో నిశ్శస్త్ర సామ్రాజ్యవాద యుద్ధ విధ్వంసనకాండ, ఉపజాతి విభేదాలు శ్వేతజాతి దురహంకార నియంత్రుత్వం, ఐక్యరాజ్యసమితిఆశయాలు అగ్నిపరీక్షకు గురై విఫలమౌతున్న దృశ్యాలు ఉంటూవున్నవి మారణాయుధ పోటీ సాగుతూనేఉంది రాత్ర విజ్ఞానం, భూగోళ వాతావరణాన్ని కలుషితపరిచి ఆందోళనకు దారితీసే పరిస్థితులుకూడ కొనసాగుతున్నవి ఇలాంటి విషమ పరిణామాలు మానవ స్వాతంత్ర్య విలోకనలో సంక్షోభానికి దారితీస్తున్నట్లుగా స్పష్టమే ఈ పరిస్థితులకు సముచిత పరిష్కారం యేమిటనేది ముఖ్య సమస్యయే.

కార్ మార్క్స్ 'సామ్యవాద నిపాదం ఇచ్చారు ఆయన ఆర్థికరంగంలో సంస్కరణకు నాధాన్యతనిచ్చారు ఈ నాడు రష్యా మున్నగు సామ్యవాద దేశాలలో ఉత్పత్తి సాధనాలను సమాజపరం చేయడంతో 'దనిక-పేద' అనమ ఆర్థిక వ్యవస్థ నిర్మూలించబడింది ఐనప్పటికీ అక్కడ రాజకీయ ఆధ్యాత్మికరంగాలో నియంతృత్వి అసమానతలింకా సాగుతున్నట్లుగా చూసాము. హంగరీ, చెకోస్లోవియా తిరుగుబాటు అనుభవాలు అందుకు నిదర్శనాలనది విస్మరించలేము అక్కడ ప్రజానిక దమన నీతితో ప్రజలను అణచిపెట్టవలసి రావడాన్నెవరేకాని కాదనలేరు ఇప్పుడు రష్యా, చైనా

సత్యార్థి

(శివ పేజీ తరువాయి)

"అదట సత్యము లేదనెను"

మూడవ దినము ఒక పూజారి ఇట్లనెను "నేడు దేవతా పూజ మహోత్సవముగా జరుగును. నీవు రమ్ము"

దేవకులీశుడు దీర్ఘ నిశ్వాసమునువిడచి "సత్య మచటకూడా లేదనెను"

ఈ విధముగా సత్యార్థి ప్రాపంచిక వ్యామోహములపై విజయము సాధించెను ఏ జాతర యందును అతని రూపము కనబడదు ఏ సభ యందైనను అతని పలుకు వినబడదు. అతడొక యోగి. ఏ కాంత వాసముచే, ధ్యానముచే వాస్తవిక సత్యమును దర్శించగల సత్యార్థి

ఈ సత్యార్థి సంవత్సరము పొడుగున సత్యార్థ్యయనము చేసెడివాడు ప్రతి సంవత్సరము సత్యము యొక్క ఒక్కొక్క పొరను తీసివేసెడివాడు ఇట్లనేక వత్సరములు గడచినవి. అతని జ్ఞానము ఉత్తరోత్తరాభివృద్ధి నొందుచుండెను కాని కనులు లోటులు పడెను నడుము వంగెను వెండుకలు తల్లడిచెను. సత్యాన్వేషణ మందు ఆయోగి యౌవనమును సత్యాదేవికి ఉపహారముగా అర్పించెను ఐనను అతనికి దుఃఖములేదు. యౌవన వృద్ధాప్య మనెడు అతడు అలంచి అతీతుడయ్యెను

దేవ కులీశుడు ఇందియందె న్న మా ధి స్థితుడైనాడని ప్రజలు తలంచుచుండిరి.

5

శివనమందు ఒక్కొక్క క్షణమును సంవత్సరములవలె, ఒక్కొక్క సంవత్సరము నొక శతాబ్దమువలె నుద్దీర్ణముగా అతిభారముగా అతడు ఏ నియ యామినీ కై ఎదిరి చూచెనో ఆ రాత్రి రానేవచ్చెను.

నేడు సత్య పదార్థమువై ఆవరింపబడిన అంతిమ తెర తొలగింపబడును ప్రపంచము నందలి ఏ నుపుత్రుడు గాంచని నగ్న సత్యము నాతడు చూడగలడు నేటి రాత్రి ఆ సాధకుని సాధనకు మనోహర ప్రతి రూపము

అర్ధ రాత్రమున విద్యావివేకములకు అధిష్ఠాత్రియైన మినర్వా దేవి దేవకులీశుని పేతు పర్వతమునకు గొనిపోయెను

దేవకులీశుడు సత్యమువైపు అదీరుచై చూచెను.

మినర్వాదేవి పలికెను "దేవకులీశ! యీ క్షుద్ర తత్త్వమయమైన సత్య వస్తువును చూడుము ఇంతవరకు నీవు తొలగించిన ఆవరణము లన్నియు నీ బుద్ధి మాలిన్యమునకు సంబంధించినవి. నిజముగా సత్యమునకు తెరలేమరుగులు లేవు దానిపై ఆవరింపబడి ఒక తెర మాత్రమే నీవు తీయదలచినచో ఆఆవరణమును తొలగించుము లేనిచో ఇప్పటికైనా ఈ యత్నము నుండి విరమించుకొనుము నేను నీకు నవనిధుల రత్నరాసులను, వలలేని స్వర్ణ భండారమును ప్రసాదించుటకు సిద్ధముగా నున్నాను. నీ చెదినఆరోగ్యము తిరిగి రాగలదు శీర్ణమైన యౌవనము నా మహిమవల్ల మరల నిన్ను జేరి మహానందమును కలిగించును దేవకులీశ! సమయ మింకా మించి పోలేదు ఇప్పటికైనా విరమించు ఈ సంకల్పమును విరమించుకొనుము

కాని కార్యశాలియైన సత్యార్థి దేవి పాత్రులను వినక ముందు నడచెను అతని హృదయ స్పందనము హెచ్చెను పాదములు వెనక ముందులాడెను కాలుసేతులు గజగజ వడకెను. మస్తిష్కము తుపానువలె లేచిపోయి నుదురువలెతిరిగెను. ఐనను ఆ ధైర్యశాలి ముందు నడచెను. తన సర్వ శక్తులను కేంద్రీకరించి బలముగా సత్యముపై కప్పబడిన అంతిమ తెరను తొలగించెను

హా! దేవీ—

నలువైపుల గాఢాంధకారము అంతటి భయంకర తమస్సును దేవకులీశుడెన్నడును చూడలేదు అతడు ఎటుగతి అరచెను

"మాతా! ఇది యేమి? నా కేమియు గోచరము కాకున్నది ఆ తెర మరుగున నున్న వస్తువేది?"

దేవి మధురస్వరముతో ఇట్లనెను "దేవకులీశా!" దేవకులీశా... అంధకారంలో దేవకులీశుడు అరచెను.

"దేవీ! ఆ సత్యమెచట? నేనెచట? నీ వెచట?"

దేవి మెల్లగా తన శీతల హస్తముతో దేవకులీశుని భుజమును తట్టుచు సమాధాన మొసంగెను

"దేవ కులీశ! నగ్న సత్యమునుచూడ జాలని నీకనుల కాంతి ఆసత్య దర్శనముచే చెదిరి పోయినది ఇక నీ నేత్రములకు మరల దృష్టిని ప్రసాదించు శక్తి ఈ విశ్వ మందేదియును లేదు ఈ యత్నమును మానుకొనుమని నే ముందే చెప్పితిని. నీవు వినజాలక పోయితివి. మానవుడు వాస్తవిక సత్యము నెటు చూడజాలడో నీవు గ్రహింపవచ్చును సత్యము సత్యముగానే చూడనగును దానిని ఇంకను సూక్ష్మముగా లోతుగా చూడగోరిన నది మానవ నేత్రములకు కానబడదు.

దేవకులీశుడు కిందబడి వెక్కి వెక్కి రోదించెను.

వేల సంవత్సరములు గడచినవి ఐనను ఏథెన్స్ సత్యార్థి అన్వేషణ నేటికి కానసాగుచునే యున్నది. ఒక వేళ ఎవరేని ఆమేమ పర్వత శూన్యసానువులందు వెళ్ళ సాహసించినచో వారికి నేటికి దేవకులీశుని రోదన ధ్వని అదే విధముగ వినబడును

రాబందువులు

(శివ పేజీ తరువాయి)

"అలాగా మామయ్యా! అత్తయ్య మమ్మలను మరచిపోలేదన్నమాట" అంది నందకళ కండింత జేసుకొని. "ఎలామరుస్తుందమ్మా! మొన్న ఏమయిందంటే"... అంటూ ఏదో కథ చెప్పన్నంతలో చంద్రకళ "అదిగో మామయ్యా! మన బస్సు వస్తోంది! ఇంటికి పోదాం! పద!" అంది ఆత్రంగా బస్సువస్తున్నవైపు చూస్తూ.

"పదమ్మా! పద! ఒరేయ్ త్రినాథా నులూ ముందు నువ్వెళ్ళరా! పదమ్మా!...పద"

లక్డీకాపూల్ సెంటర్‌లో రంగనాథం గారు రోడ్డు క్రాస్ చెయ్యబోతూ "ఆగి. చూచి. వెళ్ళుడు" అన్న టూల్ పాటిస్తున్నారు. ఇంతలో "ఓ బావగారూ! ఓ బావగారూ! అన్న కంచుకంఠం విన్పించి వెళ్ళబోయేవారు అల్లాగే ఆగి కంఠం దిశగా చూచారు. శేషావతారంగారు పరుగు పరుగున ఆయన్ను చేరి "ఓరేయ్ బాబా! ఎన్నాళ్ళయిందిరానిన్నుచూచి! ఇలా అయిపోయావేంటిరా! అప్పుడే నీకు వెర్రి తెల్లబడిపోతుందేమిటిరా! అక్కా పిల్లలు అంతా బాగున్నారా" అంటూ కండ్లుబెమర్చాడు. రంగనాథంగారు నాల్గోతరగతి గుమాస్తాలాగుకు నవ్వు నవ్వి "ఆఁ దేవుని దయవల్ల అంతా బాగానే ఉన్నాంరా! ఆఁ ఎక్కణ్ణుంచిరాకా" అని అడిగాడు ఆత్మీయంగా. అందుకు శేషావతారంగారికి కోపం వచ్చింది. "ఇలా రోడు మీదే నిలబడి చెప్పమంటావ్! నీకు చాదస్తం మరీ పెరిగిందిలా! ఇంతకీ మాఅక్కయ్య తలివికలది కాబట్టి సంసారాన్ని ఇట్లా వెట్టుకొనుండనుకో. ముందువద ఆహోటల్‌లో కూర్చుని కాసేపు మాట్లాడుకుందాం! అవతల నాకు బోలెడు పనులున్నాయ్" అన్నాడు గడియారం మీదున్నలాల్చీకొనల్ని జరుపుతూ.

"నీకు పనులు లేనిదెవ్వడురా? అందులో తుమధ్య రాజకీయాలలో తిరుగుతున్నావటగా! ఇ:తకీ మీమూడోబాబుఇల్లు కేటాయా?" రంగనాథంగారు ఆమాత్రంఅనకుండా ఉండలేకపోయారు!

"అదిగావూ! ఆ విషయం నీకూతెలిసిందీ! ఏమైనా వాడు తాతగారిపేరు సార్థకం చేసుకున్నాడుగు! మధానులో ఏవో వేషాలువేసి ఏదో కంపెనీలో అసిస్టెంట్ మేనేజరుగా పనిచేసే బోలెడు డబ్బుతో ఇంటికి తిరిగివచ్చాడనుకో! అదంతా ఓపెద్దగార! ఇంతకీ మీ రెండోఅమ్మాయి ఏం చదువుతోందిరా?"

"అవన్నీ నెమ్మదిగా తెలుసుకోవచ్చు! ముందు ఇంటికి వెళ్దాంపద! అదిగో... బస్సు వస్తోంది.....పద...పద....."

"ఊఁ నన్నూ రమ్మంటావూ! వస్తే నువ్వు భోజనం చెయ్యనిదే కదలనియ్యవ్! అవతల నాకు బోలెడుపనులున్నాయే..."

"అబ్బ! పదరా! ఈ బస్సుపోతే మరో బస్సు తొందర్లోలేదు"

"ఊఁ తప్పదుందా!...పదా..టిక్కట్లు మాత్రం నేనేకొంటాను...ఆఁ"

* * *

ఆమధ్యాహ్నం రంగనాథంగారివరండా నవ్వులతో కుశలప్రశ్నలతో సందోహంగా ఉంది

"అమ్మమ్మ...మీరా ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు!"

"... ... ..."

"తమరిని ఇట్లా చూస్తాననుకోలేదు ఏదో రంగనాథాన్ని చూసిపోదామని వచ్చాను"

"నేనూ అంతే"

"... ... ..."

"హా...హా... అబ్బబ్బ! బలే సెలవిచ్చారు... మా అవిడా ఆదే మాట అంది"

* * *

లోపల వంటింట్లో రంగనాథం గారి భార్య అన్నపూర్ణమ్మ పొయ్యి ముందు కూర్చుని పొగనిండిన కండ్లతో అతిథుల కోసం వంట చేస్తోంది కూతురు ఉల్లిగడ్డలు తరుగుతోంది!

గుమస్తా రంగనాథంగారు పెద్దచివర్నన్ని వెదికి చిలర డబ్బులు తీసుకొని కూరగాయలకోసం ఏదిన వచ్చాడు

వారిలో ఓ అపరిచితుడు కనబడి "ఇక్కడ మీరస్తా దగ్గర సత్రం ఉందట. తయారేమిటి ఎక్కడో చెప్పారా?" అని అడిగాడు ఆతంగా.

పరధ్యానంలో ఉన్న రంగనాథం గారు "ఊఁ ఏమన్నావ్" అంటూ చూపుడు వేలుతో తన ఇలునే చూపించుకున్నారు.

"థ్యాంక్‌యూసార్" అపరిచితుడు మీరస్తా వైపు కదిలాడు.

ఎంతలు - విశేషాలు

కాంప్లిమెంటరీలు

స్టాకీయిందనుకున్న తన కారు మళ్ళాడు తన ఇంటి గుమ్మంముందు ప్రత్యక్షమయ్యేసరికి కారు యజమాని ఆనందానికి అవధులులేవు కారు చెక్కుచెదరకుండా వుంది. అన్ని లాగాలు వున్నాయి. చివరికి కారుమీద ఒక్క గీతకూడాలేదు అంతే కారు ఒపేరా ప్రీమియర్‌షోకి రెండు టికెట్లు, ఒక చిన్న చీటీకూడా కారులో వున్నాయి

తాము విద్యార్థులమని. కారు యజమానికి కలుగజేసిన ఇబ్బందికి క్షంతవ్యులమని ఇందుకు నష్టపరిహారంగా రెండు టికెట్లు వుంచుతున్నట్లు అందులో వ్రాసివుంది. ప్రపంచంలో ఇంకా మంచితనం చావలేదని సంతోషిస్తూ ఆ కారు యజమాని తన భార్యనుకూడా తీసుకుని ఒపేరా చూడడానికి వెళ్ళాడు ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటిలో నీట్ గా ఒక్క వస్తువుకూడా లేకుండా, ఖాళీగావుంది.

వైద్య సర్వీసులు

అమెరికాలో వైద్య సర్వీసులు అంతకంతకూ ఖరీదై పోతున్నాయి డాక్టర్ దగ్గరకు వెళ్లివచ్చినందుకు కన్సల్టేషన్ ఫీజుతోసహా 40 డాలర్లు అవుతుంది 40వేల మంది అమెరికన్‌లు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేని పరిస్థితిలోనున్నారు ఆపెండిసైటిస్ ఆపరేషన్‌కు 1000 డాలర్లు అవుతుంది. ప్రసూతి ఆసుపత్రిలో రెండు వారాలపాటు వుండటానికి 1200 డాలర్లు అర్చు అవుతుంది.

"చైల్డ్ లేబర్"

జెనీవాలోని అంతర్జాతీయ లేబర్‌ఆఫీసు వివరాల ప్రకారం పెట్టుబడిదారీ దేశాలో 4 కోట్ల 30 లక్షల మంది పిల్లలు పరిశ్రమలోనూ, వ్యవసాయ రంగంలోనూ పని చేస్తున్నారట. ఫిలిప్పీన్స్‌లో 5 లక్షలమంది పిల్లలు పనిచేస్తున్నారు. ఐర్లాండ్‌లో పనిచేసే పిల్లల సంఖ్య ఒక మిలియన్. స్పెయిన్, గ్రీస్, పోర్చుగల్‌లలో పనిచేసే పిల్లల సంఖ్య చాలా ఎక్కువ. అమెరికాలో పొలంపనులుచేసే పిల్లల సంఖ్య ఎక్కువ పిల్లలు పనిచేయడాన్ని నిషేధించే చట్టం ఏదీ అమెరికాలో లేదు.

సైన్యంలో దెయ్యం

ఎరికా యుహెలింజర్ అన్న ఆమె అమెరికన్ వైమానిక దళంలో లెఫ్టినెంట్, ఈవిడ ఒక దెయ్యం అని, కాదన్‌ను కలుస్తోందన్న ఆరోపణతో ఆమెను ఉద్యోగంలోనుంచి తొలగించారు ఇంతకీ అసలు విషయం ఏమిటంటే సైనిక సిబ్బంది రహస్య పత్రాలను దొంగలించి అమ్ముతున్నారని ఈమె స్థిర్యాతుపడినిన అనంతరమే ఈమెను పదవీ బాధ్యతలనుంచి తొలగించడం జరిగింది

"స్వీట్ జైల్"

తనని తిరిగి జైలుకు పంపవలసిందిగా ప్రాధేయపడిన విలియమ్‌సీల్స్ కోరికను పోలీసులు మన్నించలేదు పిల్లవని ఇలా వుందా అనుకుని, తిన్నగా రోడుమీదకు వెళ్లి పెద్ద రాయితీసుకుని పోలీస్‌స్టేషన్ కిటికీకి గురిచూసి విసిరాడు. కిటికీ అద్దాల తెలుపులు బిక్కలబద్దలయ్యాయి. అంతేకాదు రాయివెళ్లి ఓ పోలీసుమీదపడి తల చిల్లిపడింది దానితో అతన్ని తిరిగి అరెస్టు చేయక తప్పలేదు పోలీసులకు, "నేను తిరిగి జైలుకు రావాలంటే ఇదొక్కటే పద్ధతి అని నాకు తెలుసు" అన్నాడు సీల్స్ నవ్వుతూ.

ఇతను లోగడ ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించాడు. జైలు లోపలికంటే బయటే జీవితం చాలా దుర్భరంగావుందట అతనికి

కళాక్షేత్రం

తన మొదటి చిత్రరువ్వతోనే అమెరికన్ పెయింటర్ డేవిస్ ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించాడు ఇతని కళాఖండం 3500 చదరపు మీటర్ల వైశాల్యం కలిగి వుంది.

ఫిలడెల్ఫియాలోని లలిత కళల మ్యూజియం భవనం మునిగిపోవుతున్నదట ఈ కళాక్షేత్రం తన అపూర్వ కళాఖండానికి అనేక రకాల రంగులను ఉపయోగించాడట మొత్తం 2 వేల లీటర్ల ఆయిల్ పెయింట్ ఖర్చు అయిందట. ఈ పెయింట్ భూమిలో బాగానాని బాగాయింకిందట. కనుక 5వేళ్ళ వరకూ తన కళాక్షేత్రానికి ఢోకా లేదంటున్నాడు డేవిస్ ఇదిచూసి అసూయపడి కొందరు డేవిస్‌కు పోటీగా ఒక ఫుట్‌బాల్ పిల్లలోను, ఏమానా శయంలోను కళాఖండాలు స్థాపించాలని ఆలోచిస్తున్నారట.

వార్తాపత్రికల సంక్షోభం

అంతర్జాతీయ వార్తాపత్రిక ప్రచురణ కర్తల సమాఖ్య ప్రకారం పశ్చిమ యూరప్ దేశాల్లోని వార్తాపత్రికలు పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయట చదువరుల సంఖ్య చందాదారుల సంఖ్య అంతకంతకూ పడిపోతోందట ముద్రణ ఖర్చులు పెరిగిపోతున్నాయట కొన్ని వార్తాపత్రికలు మూతబడుతున్నాయట.

ఉదాహరణకు హాలెండ్‌లో 1960నాటికి 54 వార్తా పత్రికలు వున్నాయి ప్రస్తుతం వీటి సంఖ్య 31. పశ్చిమ జర్మనీలో వున్న పత్రికల మొత్తం సర్క్యులేషన్ 1967 సంవత్సరాన్ని పనిలపలు తక్కువగా వున్నదట. ఫ్రాన్స్‌లో వార్తాపత్రికలను చదివే వారిసంఖ్య 1939లో ఎంతవుందో ఇప్పుడూ అంతే ఉందట. జనాభా మాత్రం 25 శాతం పెరిగిందట. రెస్టాంటే ఇలాంటి 'ఊ'లు ఎన్నో వున్నాయట.

ఆరోగ్య సౌభాగ్యములకు
మహిళలు ఆధారపడునవి
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
గర్భ పోషణకు, సుఖ ప్రసవమునకు
గర్భ రక్షక
వేవిళ్ళకు, బలబదికమునకు
మాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు శీఘ్రవృద్ధికి
సౌభాగ్య శొంఠి
68 సంవత్సరములకు పైగా ప్రసిద్ధి నొందిన ఔషధములు.
కేసరి కుటీరం (ప్రైవేట్)లిమిటెడ్
మద్రాస్-14
ఏజెంటు:
(సీతారాం జనరల్ స్టోర్స్ ఏజన్సీస్)
విజయవాడ

ఆహ్వానము

స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భమున విద్యార్థులు, పురజనులు సందర్శించుటకొరకు

ప్రాంతీయ పరిశోధనాలయము

హైదరాబాదు

(Regional Research Laboratory, Hyderabad)

తెరచియుంచబడును

శనివారము, 19-8-72
ఆదివారము, 20-8-72 | ఉదయము 10 గంటల నుండి సాయంత్రము 4 గంటల వరకు

బస్సు సౌకర్యములు:

రెసిడెన్సి నుండి: బస్సు నెంబర్లు 92 మరియు 129
సికింద్రాబాదు స్టేషను నుండి: బస్సు నెంబర్లు 18 మరియు 50

రండి!
టినోపాల్®
సర్వోత్తమమైన-తెలుపును-చేపుకొనే
పోటీలో పాల్గొనండి!

రు. 50,000 విలువైన 100 ఆకర్షణీయమైన బహుమానములు గెలుచుకొనే అవకాశము



1వ. బహుమానము:
బర్లిన్ 2 కారులు అల్లావుద్దీన్ సెంట్. త్రీజూన్, జాక్షిజూన్, ఉదకమండలము, మహాబలి, నైనిటాల్‌లో మీకు నచ్చిన హిల్ స్టేషనుకు విహారములో వెళ్ళండి.
(మీ రాకకు అయ్యే రాదాను తీసివేయబడును).

ఆరు 2వ. బహుమానములు:
కలర్ టి.వి. 26 అంగుళాల స్క్రీనుతో.

తొమ్మిది 3వ. బహుమానములు:
సెలికాన్ సెమికండక్టర్ 48 ఎస్ సెమ్మన్స్ రేడియోలు.

ఇంకా, 84 కన్సోలేషన్ బహుమానములు:
సింగర్ సెల్ఫ్‌పైడ్ కేబుల్ ఫోన్లు.

రండి, ఈ ఆకర్షణీయమైన పోటీలో పాల్గొనండి!
మీరు ప్రథమ బహుమానము గెలుచుకోగలరు!

మీకు నేను చేయగలిగే?
1. ప్రక్కన, అంకెలు, పక్షుల పూవులు మొదలైన 12 బిళ్లని వస్తువుల బొమ్మలు చువ్వబడ్డాయి. ప్రతి బొమ్మకు 1, 2, 3...వరకు అంకెలు చువ్వబడ్డాయి. మీరు చేయవలసినదంతా, క్రింద యివ్వబడిన పట్టీలోని పేర్ల నుండి తెల్ల వస్తువులు ఏవో ఆలోచించి నెమ్మదిగా నిశ్చయించుకోవాలి. పట్టీలోని పేర్లకు ఎదురుగానున్న గడిలో బొమ్మ యొక్క అంకెను వేయాలి. ప్రక్కన 12 బొమ్మలు ఉన్నాయి మరియు క్రింద పట్టీలో, 20 గడులు ఉన్నాయి, కనుక 8 గడులు ఖాళీగా ఉండిపోతాయి. ఉదాహరణకు పట్టీలో వాంపకు ఎదురుగా 1 అంకె రాసి ఉంది. అలాగే మిగతాది పూర్తి చేయండి. ఎంత సులభమో చూడండి!
2. "తెల్ల బట్టలకు టినోపాల్ కావాలి, ఎందుకంటె..." అన్న వాక్యమును అతనముగా 15 మాటలకు మించకుండా, ఇంగ్లీషు లేక యితర దేశ భాషలలో వ్రాసి పూర్తి చేయండి.

ఎంత తేలిక! మీ ఎంట్రీని నేడే పంపండి!

త్వరపడండి! ముగింపు తేది: 20వ. సెప్టెంబరు 1972

సర్వోత్తమ తెలుపు కోసం టినోపాల్®
చుక్కల మీదుగా కత్తిరించి యీ కూపనును నేడే పంపండి

☐ శ్రవణముల దగ్గర ఉంచే ఎలుగుబంటి ☐ స్పైడర్ బిల్లీ ☐ మ్యాగా ☐ మల్లెపూవు
☐ గుఱ్ఱము ☐ చలువరాయి ☐ ఆల్‌బర్ట్ రోజ్ ☐ సీ గల్
☐ ట్యూబ్ రోజ్ ☐ స్నోడ్రాప్ ☐ 1 హంస ☐ స్టార్క్
☐ ముత్యములు ☐ పాలు ☐ సీమకుందేలు ☐ హిమమా
☐ కాజహంస ☐ యూనికార్న్ ☐ పావురము ☐ గ్రిడ్లీ బేర్

తెల్ల బట్టలకు టినోపాల్ కావాలి, ఎందుకంటె .....
.....
.....
(పై వాక్యమును అదనముగా 15 మాటలకు మించకుండా, ఇంగ్లీషు లేక యితర దేశ భాషలలో వ్రాసి పూర్తి చేయండి.)
పేరు: .....
ఎత్రము: .....

Shilpi HPMA 15/12 Tel